క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక



బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

హాలియా: మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎడమ కాల్వ మాజీ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, హాలియా పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెరుపల్లి ముత్యాలు, దోరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



యాచారం గ్రామంలో మట్టిరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా: తెలంగాణలోని గ్రామాల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. అనుముల మండలం యాచారం గ్రామంలో సీడీపీ ఎమ్మెల్సీ నిధులు రూ.5లక్షలతో చేపట్టిన మట్టిరోడ్ల పనులకు సోమవారం ఎమ్మెల్సీ శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ పేర్ల సుమతీపురుషోత్తం, స్థానిక సర్పంచ్ చెదురుపల్లి రాములుగౌడ్, తిమ్మాపురం, ముక్కమాల సర్పంచులు రవీందర్‌రెడ్డి, గోనె నరేందర్‌రావు, సొసైటీ డైరెక్టర్ ఇరిగి శ్రీను, గ్రామ అధ్యక్షుడు వేముల కోటయ్య తదితరులు ఉన్నారు.

దివ్యాంగుడికి ఎస్ఐ భరోసా



ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్ఐ నరేష్‌కుమార్

మాడుగులపల్లి: మండలంలోని మద్రిగూడెం గ్రామానికి చెందిన దేవిరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి హైదరాబాద్‌లో 2018 వరకు ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేశాడు. ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో వెన్నెముక దెబ్బతినడంతో ఆరేళ్లుగా వీల్‌చైర్‌కే పరిమితమయ్యాడు. అతడికి, తన ఇద్దరు సోదరులకు మధ్య కొన్నాళ్లుగా భూవివాదం నడుస్తోంది. ఈ క్రమంలో సోమవారం తన సమస్యను విన్నవించేందుకు భార్య సాయంతో మాడుగులపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. వీల్‌చైర్‌పై వస్తున్న అతడిని దూరం నుంచి గుర్తించిన ఎస్ఐ నరేష్‌కుమార్ తన గది నుంచి ఎదురువెళ్లి ఫిర్యాదు స్వీకరించారు. సమస్యను తెలుసుకొని రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. బాధితుడి కష్టాన్ని గుర్తించి అతడి వద్దకే వెళ్లి ఎస్ఐ భరోసా నింపిన తీరును స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులు, సిబ్బంది ప్రశంసించారు.

నారాయణ పాఠశాల వద్ద ఎస్‌ఎఫ్ఐ నాయకుల ధర్నా



మిర్యాలగూడ అర్బన్‌: నారాయణ స్కూల్ వద్ద ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్‌: పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని మిర్యాలగూడ పట్టణంలోని నారాయణ పాఠశాల వద్ద సోమవారం ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ జిల్లా సహ కార్యదర్శి కుర్ర సైదానాయక్ మాట్లాడుతూ.. అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫాం విక్రయిస్తూ విద్యను వ్యాపారంగా మార్చారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జగన్‌నాయక్, వీరన్న, సంపత్, సుమన్, మధు తదితరులున్నారు.

డౌహిల్ స్కూల్ ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో

మిర్యాలగూడ టౌన్‌: అధిక ఫీజులను వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీలో గల డౌహిల్ స్కూల్ ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ పట్టణ సెక్రటరీ రోమన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఈ విషయంపై అనేక సార్లు ఉన్నతాధికారులకు తెలియజేసినప్పటికి ఎలాంటి ఫలితం లేదని వాపోయారు.

పచ్చదనం పెంపులో అగ్రగామిగా తెలంగాణ

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్
- ఘనంగా హరితోత్సవం

చందంపేట: పచ్చదనం పెంపులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం చందంపేట మండలం చిత్రియాల సమీపంలోని పాలపేడ అటవీ ప్రాంతంలో హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో అటవీ శాతాన్ని పెంచాలన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, ఎఫ్‌డీఓ సర్వేశ్వర్, ఎంపీడీఓ రాములునాయక్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, శ్రీనివాస్‌గౌడ్, ఎఫ్‌ఆర్‌ఓ సుమన్, తహసీల్దార్లు దేవదాసు, అరుణమ్మ, సీఐ పరుశురాం, ఎస్ఐలు క్రాంతికుమార్, సైదులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన గాలి అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ: భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్, వెంకటాద్రిపాలెం, తక్కెళ్లపహాడ్, ఈదులగూడ గ్రామాల్లో నిర్వహించిన హరితోత్సవంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ.. ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం కోసం ప్రతి ఏటా హరితహారం కార్యక్రమం కింద రాష్ట్రంలో కోట్లాది మొక్కలను నాటుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంపీపీ నూకల సరళ, జెడ్పీటీసీ ఆంగోతు లలిత, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, ఆర్డీఓ చెన్నయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, సర్పంచులు, కౌన్సిలర్లు, ఎఫ్‌ఆర్‌ఓ ఆనంద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అడవులు లేకుంటే మానవ మనుగడ లేదు: ఎమ్మెల్యే భగత్

నాగార్జునసాగర్: అడవులు లేకుంటే మానవ మనుగడ లేదని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. హరితోత్సవంలో భాగంగా సోమవారం నాగార్జునసాగర్ జలాశయతీరంలో ఏర్పాటు చేసిన అర్బన్ పార్కులో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం నందికొండలోని రెడ్డి సేవా సంఘం ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హరితహారం కార్యక్రమంతో రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, నివాసయోగ్యమైన పరిసరాలను అందించాలని సీఎం కేసీఆర్ సంకల్పించారని పేర్కొన్నారు. అంతకుముందు నందికొండ మున్సిపాలిటీలోని నెల్లికల్ ... పార్కులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కర్ణ అనూషారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జువాజీ వెంకటేశ్వర్లు, తిరుమలగిరి, పెద్దవూర మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, రవినాయక్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కర్ణ బ్రహ్మానందరెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మందా రఘువీర్(బిన్నీ), స్పెషల్ ఆఫీసర్ రాజ్‌కుమార్, పెద్దవూర ఎంఈఓ బాలునాయక్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.



చందంపేట: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్ తదితరులు



మిర్యాలగూడ: తక్కెళ్లపహాడ్‌లో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు తదితరులు



నాగార్జునసాగర్: అర్బన్ పార్కులో మొక్క నాటిన ఎమ్మెల్యే భగత్, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



దేవరకొండ: మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ తదితరులు



త్రిపురారం: మొక్క నాటుతున్న నిడమనూరు మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి తదితరులు



మాడుగులపల్లి: కల్వలపాలెం చెరువుకట్ట వెంట మొక్క నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

'ఆకుపచ్చ తెలంగాణ' సాధనకు కృషిచేయాలి

మాడుగులపల్లి: విరివిగా మొక్కలు పెంచి ఆకుపచ్చ తెలంగాణ సాధనకు అందరూ కృషిచేయాలని ఎంపీడీఓ దండ జితేందర్‌రెడ్డి అన్నారు. హరితోత్సవంలో భాగంగా మాడుగులపల్లి మండలంలోని కల్వలపాలెంలో చెరువుకట్ట వెంట స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎంపీడీఓ మొక్కలు నాటి మాట్లాడారు. అనంతరం హరితహారం ప్రగతి నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డమీది సైదులు, ఎంపీపీ సలహాదారు పోకల రాజు, ఎంపీఓ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిలో..

చింతపల్లి: మండలంలోని ప్రశాంతపురి, గొల్లపల్లి, కుర్మేడుతో పాటు ఇతర గ్రామాల్లో హరితోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, కంకణాల వెంకట్‌రెడ్డి, సర్పంచులు కేతావత్ బంగారిజగన్‌నాయక్, రాతకొండ రుద్రమ్మదేవి, ప్రసాద్, ఎంపీటీసీ కుంభం శ్వేత, ప్రేమలత, పూల యాదయ్య, ఎంపీడీఓ రాజు, స్పెషల్ ఆఫీసర్ దేవి, విద్యుత్ ఏఈ మురళీకృష్ణ, ఎంపీఓ వెంకన్న, ఏపీఓ శౌరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరులో..

నిడమనూరు: మండలంలోని ముకుందాపురంలో ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్ గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో ఊట్కూర్ సర్పంచ్ నర్సింగ్ విజయ్‌కుమార్, ముకుందాపురం సర్పంచ్ కేశ శంకర్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే సలీం తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి

పెద్దవూర: నాటిన ప్రతీ మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రతిఒక్కరూ తీసుకోవాలని ఎంపీడీఓ కూన్‌రెడ్డి విజయాకుమారి అన్నారు. పెద్దవూర మండలం నీమానాయక్‌తండా పరిధిలోని పూల్యాతండాలో గల హరిత సంపద వనంలో గ్రామస్తులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. కార్యక్రమంలో శంకర్ నాయక్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, మండల వైద్యాధికారి ఉపేందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, సర్పంచులు కొత్త మర్రెడ్డి, కుర్ర సుజాత, బాలునాయక్, పకీరానాయక్, బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి కుర్ర శ్రీనునాయక్, కోఆప్షన్ సభ్యుడు బాబా జన్, ఎంపీడీఓ షరీఫ్ పాల్గొన్నారు.

డిండి మండలంలో..

డిండి: మండలంలోని అన్ని గ్రామాల్లో హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కామేపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ గిరిబాబు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

త్రిపురారంలో..

త్రిపురారం: మండల కేంద్రంలోని గిరిజన పాఠశాలలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మొక్కలు నాటారు. కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో..

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని ప్రతి గ్రామంలో సోమవారం హరితోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ర్యాలీగా ఆయా గ్రామాల్లోని వీధుల్లో తిరుగుతూ మొక్కల పెంపకం గురించి వివరిస్తూ, గ్రామస్తులచే మొక్కలు నాటించారు.

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ సమీపంలో గల క్రీడా ప్రాంగణంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు సుమారు 300 మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ బాలరాజురెడ్డి, తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ గంధం సురేష్, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి వీరబాబు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

దేవరకొండ: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ అన్నారు. హరితోత్సవంలో భాగంగా దేవరకొండ పట్టణంలోని పట్టణ ప్రకృతి వనం నుంచి ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రహత్ అలీ, కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రంపోడులో..

గుర్రంపోడు: మండలంలోని తానేదార్‌పల్లిలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి, ఏపీడీ ఉపేందర్‌రెడ్డి, ఏపీఓ గోపాల్‌రెడ్డి, పీఆర్ ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాలబాలికలకు ఉచితంగా బస్‌పాస్‌లు

మిర్యాలగూడ టౌన్‌: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 12ఏళ్ల లోపు అబ్బాయిలకు, 18ఏళ్ల లోపు అమ్మాయిలకు ఉచితంగా బస్‌పాస్‌లు ఇవ్వనున్నట్లు మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ డిపోలోని తన చాంబర్‌లో ఆయన మాట్లాడుతూ.. ఈ బస్‌పాస్‌లు ఏప్రిల్ 2024 వరకు చెల్లుతాయని, ఈ బస్‌పాస్‌లు ఉపయోగించి 20కి.మీ. లోపు వరకు ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. ప్రతి కార్డుకు రూ.50 చెల్లించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు 35కి.మీ. లోపు సబ్సిడీపై బస్‌పాస్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు.

కార్గో సేవలకు మూడేళ్లు..

మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్‌లో కార్గో సర్వీసు ప్రారంభించి సోమవారానికి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కార్గో ఇన్‌చార్జి పరంగి నాగేశ్వర్‌రావు, ఆర్టీసీ సీఐ సంధ్యారాణి, అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయొద్దని ధర్నా



ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు బైఠాయించిన బీజేపీ నాయకులు

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో సమీకృత మార్కెట్ నిర్మాణం చేపట్టొద్దని సోమవారం బీజేపీ నాయకులు కళాశాల ముందు ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్యకు వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్, కళ్యాణ్‌నాయక్, కేతావత్ లాలునాయక్, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ఏటి కృష్ణ, చెనమోని రాములు, అంకూరి నర్సింహ తదితరులున్నారు. మార్కెట్ ఏర్పాటు నిర్ణయాన్ని విరమించుకోవాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఛత్రపతి చౌహాన్ పట్టణంలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో డిమాండ్ చేశారు. సమీకృత మార్కెట్ ఏర్పాటు నిర్ణయాన్ని విరమించుకోవాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్ర కృష్ణ, అధ్యక్షుడు రమావత్ రమేష్‌నాయక్ ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గొట్టె శ్రీరాములు, ఆంజనేయులు తదితరులున్నారు. వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కళాశాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. కళాశాల స్థలంలో మార్కెట్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. సమావేశంలో ఎర్ర ఆంజనేయులు, కంబాలపల్లి వెంకటయ్య, చొల్లేటి భాస్కరాచారి, రాచమళ్ల నాగయ్య తదితరులున్నారు.

గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

దేవరకొండ: గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండ మండలంలోని మర్రిచెట్టుతండాలో గిరిజన రైతులకు గిరి వికాసం పథకం కింద మంజూరైన బోర్ డ్రిల్లింగ్‌ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంతకుముందు మైనంపల్లి గ్రామంలో హరితోత్సవంలో భాగంగా మొక్కలు ఆయన నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్‌గౌడ్, సర్పంచ్‌లు నేనావత్ శ్రీనునాయక్, వడ్త్య దీప్లానాయక్, ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్, ఎంపీడీఓ శర్మ, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ముత్యాల సర్వయ్య తదితరులున్నారు.

ధూప దీప నైవేద్యం ద్వారా గౌరవ వేతనం..

దేవరకొండ నియోజకవర్గంలోని 45దేవాలయాల అర్చకులు, బావోజీలకు ధూప దీప నైవేద్యం పథకం ద్వారా ప్రభుత్వం గౌరవ వేతనం అందించనున్నట్లు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కామన్ గుడ్ ఫండ్ ద్వారా ఆలయాల జీర్ణోద్ధారణ, నూతన ఆలయాల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం



గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న కుందూరు జైవీర్‌రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): బీఆర్‌ఎస్ నాయకుల అండదండలతో అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సదరు అధికారులకు వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. ఆయన చేపట్టిన గిరిజన చైతన్య యాత్ర సోమవారం తిరుమలగిరి మండలంలోని తిమ్మయ్యపాలెం, తునికినూతల, ఇరికితండా, గర్కనట్ తండా, కిచ్యతండా, జువ్విచెట్టుతండాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆర్నెళ్ల లోపే మహిళలకు రూ.500కు వంట గ్యాస్, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, వడ్డీలేని రుణాలను అందిస్తామని అన్నారు. జానారెడ్డిని విమర్శించే హక్కు అధికార పార్టీ నాయకులకు లేదన్నారు. కిచ్య తండాలో పది కుటుంబాలు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణానాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాంసాని చంద్రశేఖర్, నాయకులు సాగర్‌రెడ్డి, లాలునాయక్, మునినాయక్, కొండనాయక్, బద్రినాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సంకెళ్లు వేయడం సమంజసం కాదు



మాట్లాడుతున్న కవిత

మిర్యాలగూడ టౌన్‌: తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే సీఎం కేసీఆర్ రైతులకు సంకెళ్లు వేయించి జైలుకు పంపుతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, సినీ నటి కవిత అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో బీజేపీ అనుబంధ మోర్చాల సంయుక్త సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రూ.లక్ష పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తామని చెప్పి సీఎం కేసీఆర్ మాట తప్పారన్నారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని ధ్వజమెత్తారు. బీసీలను మోసం చేసేందుకే కులవృత్తుల వారికి రూ.లక్ష ఆర్థికసాయం ప్రకటించి తన పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని ఆరోపించారు. బీజేపీ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణావత్ రతన్‌సింగ్‌నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, లచ్చిరెడ్డి, నాయకులు అశోక్‌రెడ్డి, ఎడ్ల రమేష్, రేపాల పురుషోత్తంరెడ్డి, చలమల సీతారాంరెడ్డి, కొండేటి సరితాశేఖర్, వెంకన్న, రాఘవారెడ్డి, శ్రీనునాయక్, వివిధ మోర్చాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులున్నారు.

ఉత్తమ సూపర్‌వైజర్‌గా బాలరాజు

పెద్దవూర: ఉమ్మడి నల్లగొండ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఉత్తమ సూపర్‌వైజర్‌గా పెద్దవూర మండలంలోని నాయినవానికుంట గ్రామానికి చెందిన నడ్డి బాలరాజుయాదవ్‌కు అవార్డు లభించింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో బాలరాజుయాదవ్‌ను శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందించారు. ప్రస్తుతం బాలరాజుయాదవ్ పశుగణాభివృద్ధి సంస్థలో అనుముల క్లస్టర్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు.

పంట రుణాలు మాఫీ చేయాలి



నిడమనూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం, రైతులు సంఘం నేతలు

మాడుగులపల్లి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రూ.లక్ష లోపు పంట రుణాలు మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఇన్‌చార్జి తహసీల్దార్ శివశంకర్‌కు సంఘం నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి మల్లారెడ్డి, ముత్తిరెడ్డి, సీతారాంరెడ్డి, నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరులో..

నిడమనూరు: పంట రుణాలను మాఫీ చేయాలని సీపీఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిడమనూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ప్రమీలకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు నల్లమోతు సోమయ్య, సీపీఎం మండల కార్యదర్శి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో..

మిర్యాలగూడ టౌన్‌: పంట రుణాలను మాఫీ చేయాలని మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకుడు మల్లు గౌతమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడులో..

గుర్రంపోడు: రూ.లక్ష లోపు పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని గుర్రంపోడు మండల రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వనమాల కామేశ్వర్, గంగసాని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు లేఖ

మిర్యాలగూడ టౌన్‌: రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీల్లో పనిచేస్తున్న కంప్యూటర్ టీచర్లను పర్మినెంట్ చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ సోమవారం సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేజీబీవీల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంతో పాటు పర్మినెంట్ చేయాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న గోలి మధుసూదన్‌రెడ్డి

దేవరకొండ: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం దేవరకొండలో నిర్వహించిన నియోజకవర్గ సంయుక్త మోర్చాల సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేందుకు గాను మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ, కళ్యాణ్‌నాయక్, ఏటి కృష్ణ, కేతావత్ లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



కొండమల్లేపల్లి: గుర్రపుతండాలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మిర్యాలగూడ అర్బన్‌: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొండమల్లేపల్లి: ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండలంలోని గుర్రపుతండాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో రమావత్ సేవానాయక్, జయరాం, జగ్నా, బొజ్యా, పకీరా, దుర్గ తదితరులున్నారు.

చింతపల్లిలో..

చింతపల్లి: రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా సోమవారం చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో కొండూరి పవన్‌కుమార్, అంగిరేకుల నాగభూషణం, గోవర్ధన్, ఎండీ ఖలీల్ పాల్గొన్నారు.

మిర్యాలగూడలో..

మిర్యాలగూడ అర్బన్‌: మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా సోమవారం పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ సలీం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పగిడి రామలింగయ్య, ఆరిఫ్, బక్కారెడ్డి, బసవయ్యగౌడ్, వెంకటేశ్‌గౌడ్, ఇమ్రాన్, కిరణ్, సైదులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఆలిండియా 3వ ర్యాంకు



తల్లిదండ్రులతో రాహుల్



ఈశ్వర్, అతడి తల్లిని సన్మానిస్తున్న శ్రీచైతన్య కళాశాల యాజమాన్యం

పెద్దవూర: మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన వంగూరి ఈశ్వర్ జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఎస్సీ కేటగిరీలో ఆలిండియా 3వ ర్యాంకు, ఓపెన్ కేటగిరీలో 218 ర్యాంకు సాధించాడు. ఈశ్వర్ చిన్నతనంలోనే తండ్రి వంగూరి పాపయ్య మృతిచెందగా, తల్లి వంగూరి ఇందిర టైలరింగ్ చేస్తూ కుమారుడిని చదివిస్తుంది. 4వ తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, పదవ తరగతి వరకు మిర్యాలగూడలోని శ్రీచైతన్య స్కూల్‌లో చదివిన ఈశ్వర్ హైదరాబాద్‌లోని బొంగుళూరు సమీపంలో గల శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేశాడు. ఈశ్వర్ ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఎస్టీ కేటగిరీలో 15వ ర్యాంకు

దేవరకొండ: జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో దేవరకొండలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రమావత్ నాగేశ్వర్‌రావు కుమారుడు రాహుల్ రాథోడ్ ఎస్టీ కేటగిరీలో ఆలిండియా 15వ ర్యాంక్ సాధించాడు. తమ కుమారుడు ఉత్తమ ర్యాంక్ సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.